# టీ-మీడియా

Digital, tmedia.net.in

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం 15/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ














## ‘వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి’

● జాతినుద్దేశించి మాట్లాడిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

టి మీడియా, ఆగస్టు 14, ఢిల్లీ బ్యూరో : వికసిత్ భారత్ లక్ష్యసాధన కోసం దేశప్రజలంతా పనిచేయాలని ముర్ము పిలుపునిచ్చారు. ఆమె సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. దేశంలో ఇప్పటికే 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేసినట్లు పేర్కొన్న రాష్ట్రపతి కొత్తగా మరో 3కోట్ల మందిని లక్షాధికారులను చేయాలనే లక్ష్యం దిశగా(మిగతా 2లో)

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0



● ఈసారి ‘ఇన్వెస్ట్ తెలంగాణ’ థీమ్‌తో

● సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం

టి మీడియా, ఆగస్టు 14,హైదరాబాద్ బ్యూరో : సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ రైజింగ్2.0 సమ్మిట్?, స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ, సన్నవడ్లకు సబ్సిడీ సహా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను వెల్లడించారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణ

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ (మిగతా 2లో)






# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0

(మొదటి పేజీ తరువాయి)

సమ్మిట్ 2.0 నిర్వహణకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. డిసెంబర్ 7,8,9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి అధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. గత ఏడాది తెలంగాణ రైజింగ్ –2047 విజన్ ఆవిష్కరించినట్లే ఈసారి ఇన్వెస్ట్ థీమ్‌తో తెలంగాణ సదస్సు నిర్వహణను మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ఆవిష్కరించింది. ప్రధానంగా మన రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందని మంత్రులు వివరించారు.

**స్మార్ట్‌కార్డుల పంపిణీ**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రంలో రేషన్‌కార్డుదారులకు స్మార్ట్‌రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అందుకు సంబంధించి అన్ని జిల్లాల్లోనూ ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 2.81 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులుంటే, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. తెలిపారు. 62 లక్షల మందికి కొత్తగా లబ్ధి చేకూర్చిందన్నారు. రాష్ట్రంలో ఈరోజుకు మొత్తం 3.42కోట్ల మంది రేషన్ లబ్ధిదారులున్నారని చెప్పారు. వీరికి స్మార్ట్ కార్డుల జారీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

**ఏడు రకాల సన్నాలకు రూ.500 బోనస్**

వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, ఆ ఏడు రకాల సాగును పెంచడానికి రైతులకు అవగాహన కల్పించాలని కేబినేట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని కేబినేట్ తీర్మానించింది.కేంద్రం కొనుగోలు చేయగా మిగతా 17.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ–వేలం ద్వారా విక్రయించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇటీవల మొక్కజొన్న వేలంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం రాబట్టుకున్న నేపథ్యంలో ఈ మిగులు ధాన్యానికి కూడా క్వింటాలుకు రూ.2389 బేసిక్ ప్రైస్ నిర్ణయించి ఈ వేలం ద్వారా ధాన్యం అమ్మాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆ కళాశాలలు స్కిల్స్ వర్సిటీ పరిధిలోకి రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు మంత్రివర్గం గ్రీన్?సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం పరిశ్రమల శాఖ పరిధిలో ఉన్న వీటన్నింటినీ ఇకపై శక్తి శాఖ పరిధిలోకి విలీనం చేసేందుకు తీర్మానించింది.

**కేబినెట్ నిర్ణయాలు మరికొన్ని**

ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు,113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్?లు,18,766 పెట్రోల్, డీజిల్ ఆటోరిక్షాలు ఈవీలుగా మార్చేందుకు రూ.200 కోట్లతో పథకం,ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి రూ.1.50 లక్షల సబ్సిడీ,హిల్ట్? పాలసీ దరఖాస్తు గడువు మరో 3 వారాలు పొడిగింపునకు నిర్ణయం,మక్తల్–నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల ఫేజ్?–×× పనులకు రూ.2,100 కోట్లు.

# 'వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి'

(మొదటి పేజీ తరువాయి)

పయనిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే జరుగుతున్నాయని రాష్ట్రపతి గుర్తు చేశారు. దేశాన్ని నక్సల్ రహితంగా మార్చడం గొప్ప విజయంగా అభివర్ణించారు. పబ్లిక్ పరీక్షల్లో అవకతవకల నివారణకు పెద్దఎత్తున సంస్కరణలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. మన విద్యార్థులే మన దేశ భవిష్యత్ నిర్మాతలని పేర్కొన్నారు.

# ఇన్స్ట్రక్టర్స్ నియామకం కొరకు దరఖాస్తులు

**టీ.మీడియా,ఆగస్టు1 4, చింతూరు:**

చింతూరు మండలంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను 2026–27 విద్యాసం!కు గాను అకాడమిక్ ఇన్స్ట్రక్చర్స్ తో పోస్టులు భర్తీ చేయడానికి కమిషనర్ పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేశారు .ఆసక్తిగల అభ్యర్థులు క్రింద తెలపబడిన పోస్టులకు ఆగస్టు 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చునని తెలిపారు .పోస్టుల వివరాలు: స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లము ( ఎస్ ఏ ఇంగ్లీష్ )1, సెకండరీ గ్రేడ్ ( ఎస్ జి టి) 15 పోస్టులు,, ఖాళీల వివరాలు ఎంపీపీఎ స్ నరసింగ పేట ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ దొంగల జగ్గారం ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ అల్లిగూడెం. ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ లంకపల్లి ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ సుర కుంట ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ గంగానమెట్ట ఎస్ జి టి 1
ఎంపీపీఎ స్ లచ్చిగూడెం ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ వంక గూడెం ఎస్జిటీ 1ఎంపీపీఎ స్ జువ్వి గూడెం ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ కొత్తపల్లి ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ నేలకోట ఎస్ జి టి 1ఎంపీపీస్ సుకుమామిడి ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ పొల్లురూ ఎస్ జి టి 1ఎంపీపీఎ స్



పావురులంక ఎస్ జి టి 1ఎంపీపీఎ స్ ఉలుమూరు ఎస్ జి టి 1జడ్.పి.హెచ్.ఎస్ చింతూరు యస్ ఎ ఇంగ్లిష్ 1అని తెలిపిన విధంగా ఖాళీలు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ తో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.దరఖాస్తు చేయుటకు గడువు తేదీ 16 ఆగస్టు 2026 నుండి 21 ఆగస్టు 2026 వరకు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయవలెనని ఎంఈఓ వెంకటేశ్వర్లు ఒక ప్రకటన లో తెలిపారు.

# కియా మోటార్స్, యన్.వి.హెచ్ ఇండియాకు

- **యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక**

**టీ మీడియా, ఆగస్టు 14 ,ఖమ్మం:**



కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరంతర శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ కార్యక్రమాల ఫలితంగా తమ విద్యార్థులు ప్రముఖ వాహనరంగ పరిశ్రమలైన కియా మోటార్స్ , యన్.వి.హెచ్ ఇండియా సంస్థలలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ గా ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ. విభాగాలకు చెందిన 73 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నిర్వహించిన శిక్షణ ఈ విజయానికి ప్రధాన కారణమని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. కళాశాల వైస్–ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అందించడమే తమ లక్ష్యమని, ప్రముఖ సంస్థల్లో విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో విద్యార్థులకు అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమర్ తెలిపారు.కియా మోటార్స్ మరియు యన్.వి.హెచ్ ఇండియా సంస్థలలో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీలుగా ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆధాయంగా 2.50 లక్షలు అందుకుంటారని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్వెస్‌కార్ప్ సీనియర్ హెచ్.ఆర్. యన్. రాజు, హెచ్.ఆర్. యస్.కె. నుష్రత్ జహా తో పాటు కళాశాలఅకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా॥ యన్. సవిత, డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత దోమల నివారణ



- **మున్సిపల్ కమీషనర్**

**టీ మీడియా, ఆగస్టు14 పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో ప్రతి శుక్రవారం వార్డుల లో నిర్వహిస్తున్న ఫ్రై డే డ్రై డే లో బాగంగా 10 వ వార్డు లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పుర కమీషనర్ గణేష్ పాల్గొన్నారు మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలనీ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ముందస్తు జాగ్రత్తలతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని దోమల నివారణే లక్ష్యంగా ప్రజా అరోగ్య రిత్యా మున్సిపాలిటీలో ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్థామని వార్డు పరిధిలోని డ్రెయిన్లు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించారు.ఇళ్ల పరిసరాల్లో పాత టైర్లు కొబ్బరి బొండాలు కూలర్లు పూల కుండీల్లో నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ నీటి నిల్వ పాత్రలను ఖాళీ చేసి శుభ్రంగా తోమి ఆరబె ట్టుకోవడం వల్ల దోమల లార్వాను నశిం పజేయవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ వార్డ్ కౌన్సిలర్ మన్నెం అరోగ్య విస్తరణ అధికారి దామోదర్ హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ ఎ ఎన్ ఎం శారద ఆఫీసర్ ధర్మ తేజ శానిటేషన్ ఇన్స్పెక్టర్ యోగేష్ కుమార్ మున్సిపల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు వార్డ్ ఆఫీసర్ లు నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు

# వ్యవసాయ కుంట పనులకు శ్రీకారం

**టీ మీడియా, ఆగస్టు 14 ,చింతకాని:**

మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో జల నిధి రైతు ఫార్మర్ ఫండ్ పథకం కింద తిరుమలాపురం గ్రామంలో వ్యవసాయ కుంట నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన రైతు చింతల రామారావు పొలంలో 12 ఐ 12 కొలతలతో వ్యవసాయ కుంట నిర్మించేందుకు భూమిపూజ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ఉప సర్పంచ్ గోగుల నాగమణి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు వ్యవసాయ కుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని



తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని తమ పొలాల్లో నీటి వనరులను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ కుంటల నిర్మాణంతో వర్షపు నీరు వృథా కాకుండా నిల్వ చేసుకోవచ్చని, పంటలకు అవసరమైన సమయంలో నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రైతు చింతల రామారావు మాట్లాడుతూ తన పొలంలో వ్యవసాయ కుంట నిర్మాణానికి సహకరించిన అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోగుల నరసింహారావు, మడిపల్లి రామకృష్ణ, ఉపాధి కూలీలు,గ్రామ ప్రజలు, రైతులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తుల పంపిణీ



**టీ మీడియా, ఆగస్టు 14, పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని బునియాదిపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని బాలబాలికలకు ఏకరూప దుస్తులను తన చేతుల మీదుగా అందజేశారు చిన్నారులలో సమానత్వ భావన పెంపొందించడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఏకరూప దుస్తులు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ పేర్కొన్నారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వనం రాములు వార్డు సభ్యులు రమేష్ అంగన్వాడీ టీచర్ వసంత చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం పర్యటనలో లోటుపాట్లకు తావివ్వొద్దు



- **అప్రమత్తంగా బాధ్యతలు నిర్వర్తించాలి**
- **జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**టీ మీడియా, ఆగస్టు 14 ,ములుగు:**

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా, అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ఈ నెల 16న ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్ల పురోగతిపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది డ్యూటీ పాసులు, గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. మేడారం వనదేవతల ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, నూతన కలెక్టరేట్, పైలాన్, గట్టమ్మ ఆలయ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారంలో వనదేవతల దర్శనం, తులాభారం, పించన్ల పంపిణీ కార్యక్రమాలతో పాటు నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం, సభా ప్రాంగణంలో చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతపై పూర్తి అవగాహన ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా ఉద్యమానికి పుల్లమ్మ సేవలు మరువలేనివి

**⏭|సీపీఎం సానుభూతిపరురాలు మాచర్ల పుల్లమ్మ కన్నుమూత**

**⏭|పార్టీ పతాకం కప్పి నివాళులర్పించిన సీపీఎం నేతలు**




**టీ మీడియా,ఆగస్ట్14,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడు గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరురాలు మాచర్ల పుల్లమ్మ (70) శుక్రవారం మృతి చెందారు.కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె ఇంటి వద్దనే తుదిశ్వాస విడిచారు.పుల్లమ్మ మృతి విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు ఆమె నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.పుల్లమ్మ మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ సందర్శించి,పార్టీ పతాకాన్ని కప్పి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో అణగారిన వర్గాల హక్కుల కోసం,కూలీలు,పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాల్లో పుల్లమ్మ పార్టీకి వెన్నంటి నిలిచారని గుర్తుచేశారు.ప్రజా సమస్యలపై పార్టీ చేపట్టిన ఉద్యమాలు,కార్యక్రమాలకు ఆమె అందించిన సహకారం మరువలేనిదన్నారు.ఎర్రజెండా ఉద్యమం పట్ల చివరి వరకు నిబద్ధతతో ఉన్న పుల్లమ్మ మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.పుల్లమ్మ జీవితం నేటి మహిళలు,యువతీ యువకులకు స్ఫూర్తిదాయకమని,ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పుల్లమ్మకు నివాళులర్పించిన వారిలో సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కె.నరేంద్ర,ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు,మండల కార్యదర్శివర్గ సభ్యులు అజ్మీర శోభన్‌బాబు,మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు,రేమల్లె వీరస్వామి,రేలకాయలపల్లి మత్స్య సహకార సొసైటీ అధ్యక్షుడు ఎరిపోతు భద్రయ్య,నాయకులు శేరు వెంకటేశ్వర్లు,ఎస్‌కే చిన్న సైదులు,రాచర్ల రణధీర్,పుల్లమ్మ కుమారుడు మాచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో బీఆర్ఎస్‌కు షాక్



**⏭| కాంగ్రెస్‌లోకి సర్పంచ్ గొడుగు ఎల్లన్న**

**టీ మీడియా, ఆగస్టు 14 ,వనపర్తి :**
వనపర్తి మండలం రాజపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గ్రామ సర్పంచ్ గొడుగు ఎల్లన్నతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శు క్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్‌తో పాటు బాలయ్య, విష్ణు, చంద్రయ్య, తిరుపతయ్య తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. గత పాలనకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాములు, సహదేవుడు, దత్తయ్యపల్లి సర్పంచ్ వెంకటయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయ్ ప్రభుత్వానికి ఊరట

**⏭|మద్రాస్ హైకోర్టు ఆర్డర్స్‌పై సుప్రీంకోర్టు స్టే**





**టి మీడియా, ఆగస్టు 14, ఢిల్లీ బ్యూరో :**
సుప్రీంకోర్టులో విజయ్? ప్రభుత్వానికి ఊరట లభించింది. గతేడాది కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో మరణించినవారి బంధువులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ టీవీకే ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది.
జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కె.వినోద్‌చంద్రన్‌లో ద్విసభ్య ధర్మాసనం ఈ విషయంపై తమిళనాడు ప్రధాన కార్యదర్శితో పాటు ఇతరులకు నోటీసులు జారీ చేసింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్? చేస్తూ ప్రజాహిత వ్యాజ్యం (పిల్?) దాఖలు చేసిన పిటిషనర్?పై ప్రశ్నల వర్షం కురిపించింది. "కరూర్?లో తొక్కిసలాట జరిగింది. ప్రజలు చాలా మంది చనిపోయారు. ఆ కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్థిక పరిహారం, ఉద్యోగం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించడానికి మీరు ఎవరు? ఒకవేళ ఆ దారుణ ఘటనలో కుటుంబంలో సంపాదించే ఏకైక వ్యక్తి మరణిస్తే, ప్రభుత్వం వారి కుమారుడికో, లేదా కుమార్తెకో ఉద్యోగం ఇవ్వకూడదా? ఆ కుటుంబానికి ఆర్థిక ఆసరా ఇవ్వకూడదా?" అని పిటిషనర్?ను ప్రశ్నించింది.

**ఇంతకీ ఏం జరిగింది?**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు విజయ్? కరూర్?లో పర్యటించారు. ఆ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించగా, 60 మందికి పైగా గాయపడ్డారు. దీనితో ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన విజయ్ సర్కార్?, మరణించిన వారి బంధువులకు, కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ముఖ్యమంత్రి విజయ్? 2026 జులై 10న, కరూర్? తొక్కిసలాటలో మరణించిన వారి బంధువులు 31 మందికి స్వయంగా ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.దీనిని సవాల్ చేస్తూ మద్రాస్? హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్?) దాఖలైంది. దీనిపై విచారణ చేసిన మద్రాస్ హైకోర్టు జులై 27 ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది. జస్టిస్? సీవీ కార్తికేయన్?, జస్టిస్? ఆర్.శక్తివేల్?లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ కేసు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే, భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలకు సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది. బాధిత కుటుంబాలను ఆదుకోవాలంటే, ప్రభుత్వం వారికి స్కిల్? డెవలప్?మెంట్?, టెక్నికల్ ట్రైనింగ్? ఇవ్వాలని, సొంతంగా వ్యాపారం నిర్వహించుకునేందుకు అవకాశాలు కల్పించాలని, వారి సొంతకాళ్లపై వాళ్లు నిలబడేలా చేయాలని సూచించింది.

**కారుణ్య నియామకాల సంగతేంటి?**
అదే సమయంలో, ప్రభుత్వ శాఖల్లో కారుణ్య నియామకాల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎందరో వ్యక్తుల అవసరాలను విస్మరించడం సరికాదని మద్రాస్? హైకోర్టు పేర్కొంది. బాణసంచా తయారీ కేంద్రాల్లో జరిగే ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను ప్రస్తావించింది. "సాధారణంగా అలాంటి ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం (ఎక్స్?గ్రేషియా) మాత్రమే అందిస్తుంది. అంతేగానీ కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వదు" అని కోర్టు స్పష్టం చేసింది.

# బస్సు టైరు పేలి మహిళకు గాయాలు



**టి మీడియా, ఆగస్టు 14, మరికల్ :**
ఆర్టీసీ బస్సు టైరు పేలిన ఘటనలో ఓ మహిళకు గాయాలయ్యాయి. నారాయణ పేట డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు ( హైదరాబాదు నుంచి నారాయణపేటకు వస్తుండగా మరికల్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద టైర్ పేలి హైదరాబాద్ కు చెందిన మాధవి (36) కాలుకు బలమైన దెబ్బ తగిలింది. మాధవి భర్త సంతోష్ కుమార్(39) కు స్వల్పంగా గాయపడ్డారు.ఆర్టీసీ సిబ్బందితోపాటు ప్రయాణికులు 108కు సమాచారం ఇవ్వడంతో వారిని అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. బస్సులో 65 మంది ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. క్షతగాత్రులు బడ్డేపల్లిలో తమ బంధువులు మృతి చెందడంతో అంతక్రియలకు వెళ్తుండగా ఘటన జరిగింది .

# డాక్టర్ బదిలీని రద్దు చేయాలి




**⏭| డీఎంహెచ్‌వోకు వినతి**

**టి మీడియా, ఆగస్టు 14, ఓదెల :**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంజనేష్ బదిలీని రద్దు చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం, సర్పంచ్ పల్లె కనకయ్య ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో పవిత్రకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇక్కడ గత రెండు సంవత్సరాలుగా డాక్టర్ గా పనిచేస్తున్న సంజనేష్ కుమార్ వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలతో ప్రేమగా మాట్లాడి రోగి సమస్యలను అడిగి తెలుసుకుని పలు సూచనలు, సలహాలతో మందులను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ డాక్టరు బదిలీని వెంటనే రద్దు చేసి తిరిగి కొలనూరులోనే ఉండేట్లు చూడాలని విన్నవించారు. ఇటీవల కొలనూర్ గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు, అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావుకు సైతం గ్రామస్తులు డాక్టర్ ఇక్కడే కొనసాగించాలని కోరారు. డీఎంహెచ్‌వోను కలిసిన వారిలో వార్డు సభ్యులు బొంగాని రాజయ్య గౌడ్, పాకాల కరుణాకర్ రెడ్డి, పల్లె మధు తదితరులు ఉన్నారు.

# వైటీడీ పాలక మండలి తొలి సమావేశ నిర్ణయాలు




**టి మీడియా, ఆగస్టు 14, యాదాద్రి :**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పాలక మండలి తొలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. చైర్మన్ సత్యనారాయణతో పాటు పాలక మండలి సభ్యులు తొలి సమావేశంలో పలు అంశాలకు ఆమోదం తెలుపుతూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను ఆలయ పాలక మండలి చైర్మన్ సత్యనారాయణ మీడియా సమావేశం ద్వారా వెల్లడించారు.-- రూ.43.12 కోట్లతో కొండపైన దీక్షపరుల మండప నిర్మాణం-- రూ.9.87 కోట్లతో కొండపైన బాలాలయ ప్రదేశంలో నిత్య కళ్యాణ మండపం నిర్మాణం-- రాయగిరి వద్ద పాలక మండలి చైర్మన్ సత్యనారాయణ దాతగా స్వామి వారి ఆర్చి నిర్మాణం-- నూతనంగా ఆధునికరణతో వేద పాఠశాల నిర్మాణం-- నూతనంగా దీక్ష పరుల మండపం, నిత్య కల్యాణ మండపం, రాయిగిరి దగ్గర ఆర్చి వేద పాఠశాల నిర్మాణం-- కొండ క్రింద అన్న ప్రసాదం శాలలో భక్తులు భోజనం చేసే సంఖ్యను 1,500 నుండి 2 వేలకు పెంపు-- లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో టీసీఎస్ కంపెనీ సహకారంతో దేవాలయంలో సాంకేతిక విధానం అన్ని రకాల సేవలకు అనుసంధానం చేయడం-- యాదగిరిగుట్ట దేవస్థానం ప్రత్యేక కమిటీలు.. కమిటీల్లో ఒక్కొక్క పాలక సభ్యుడి నియమించడం-- కొండ క్రింద దేవస్థానం గదుల విచారణ వద్ద భక్తుల కోసం మరొక కల్యాణకట్ట ఏర్పాటు-- రూ.84 లక్షలతో కొణిదల సురేఖ చిరంజీవి దాతగా నిర్మించనున్న ఎలక్ట్రిక్ శంకు చక్ర నామాలు బోర్డు ఏర్పాటు-- కొండ కింద గిరి ప్రదక్షణ దారి ప్రక్కన ఖాళీ ప్రదేశంలో సోలార్ సిస్టమ్ యోచన-- రూ.1.4 కోట్లతో మెట్ల మార్గంలో పై కప్పు నిర్మాణం-- స్వామివారికి దాతలు ఇచ్చే విరాళాల కోసం ప్రత్యేక గది నిర్మాణం కోసం కొండపైన స్థలం పరిశీలన

# ప్రభుత్వ వైద్య కళాశాల మోర్చరీ ఆధునీకరణ

**టి మీడియా, ఆగస్టు 14,రామగుండం:**
ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ విభాగంలో మెరుగైన సదుపాయాలు కల్పించి, ప్రజలకు, పోలీసు శాఖకు, న్యాయవ్యవస్థకు సకాలంలో నాణ్యమైన మెడికో-లీగల్ సేవలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ప్రతి నెల సుమారు 30 మెడికో-లీగల్ పోస్టుమార్టంలు నిర్వహిస్తున్న ఈ విభాగంలో క్లిష్టమైన కేసులు కూడా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.శాస్త్రీయ పద్ధతుల్లో, నిష్పక్షపాతంగా, సకాలంలో పోస్టుమార్టంలు నిర్వహించడం ద్వారా పోలీసుల దర్యాప్తుకు, న్యాయ ప్రక్రియకు ఫోరెన్సిక్ వైద్యులు కీలక సహకారం అందిస్తున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, శాంతిభద్రతలకు సంబంధించిన కేసుల్లో అవసరమైన సందర్భాల్లో రాత్రి వేళల్లోనూ పోస్టుమార్టంలు నిర్వహిస్తున్నందున, మెడికో-లీగల్ సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

4 కోల్డ్ ఫ్రీజర్ బాక్సుల ఏర్పాటు
మోర్చరీలో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు పునరుద్ధరణ పనులు చేపట్టడంతో పాటు సరైన లైటింగ్, కొత్త డిసెక్షన్ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

**⏭|పదోన్నతి పొందిన ఎస్ఐలకు సీపీ అభినందనలు**

**టి మీడియా, ఆగస్టు 14,పెద్దపల్లి:**
పోలీసు శాఖలో అప్పగించిన బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన టీ.మోహన్, ఎస్.సత్తయ్యలు శుక్రవారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదోన్నతి అనేది మరింత బాధ్యతతో పనిచేసే అవకాశమని పేర్కొన్నారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా విధులు నిర్వహించాలని సీపీ తెలిపారు.

# జంట హత్యల కేసు



⏭ ప్రధాన నిందితుడిగా కానిస్టేబుల్

**టి మీడియా, ఆగస్టు 14, సూర్యాపేట :**

మోతే మండలం బీక్యా తండాలో నివసిస్తున్న రామావత్ బూబా, నాగులు దంపతులను హత్య చేసి వ్యవసాయ భూమిలో పాతిపెట్టిన కేసులో షరీఫ్ అనే కానిస్టేబుల్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం.నాగులు భార్య బూబాతో షరీఫ్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, ఈ క్రమంలో రాత్రి నాగులు ఇంటికి వెళ్లడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగినట్లు పోలీసులు గుర్తించారు.గొడవ అనంతరం షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, అక్కడి నుంచి పాత నేరస్తులను వెంట తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అనంతరం నాగులు, బూబాలను హత్య చేయించి, మృతదేహాలను వ్యవసాయ భూమిలో పాతిపెట్టినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# చైన్ స్నాచర్ కు జైలు శిక్ష

● ఇన్స్పెక్టర్ మోహన్ బాబు

**టి మీడియా, ఆగస్టు 14, ఖమ్మం :**

ఒంటరిగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కుని పారిపోయిన కేసులోని నిందితుడికిమూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ అర్వ ప్రవీణ్ గారు మూడేళ్ళ ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు.

వివరాల్లోకి వెళ్తే..

ఖమ్మం నగరంలోని ఖానాపురం ప్రాంతానికి చెందిన వల్లభి లలిత, 58సం,, అనే మహిళ ఈ ఏడాది జనవరి 8 రాత్రి సమయంలో ఖమ్మం రైల్వే ఓవర్ బ్రిడ్జి ట్రంక్ రోడ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి మెట్లు ఎక్కుతున్న సమయంలో, గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న సుమారు 20 గ్రాముల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. చోరీకి గురైన బంగారు పుస్తెలతాడు విలువ సుమారు రూ.60,000/- ఉంటుందని బాధితురాలు ఖమ్మంపోలీసులకు ఫిర్యాదు చేశారు.
బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు ఈదరబోయిన సుమన్ 39 సం, వృత్తి ఆటో డ్రైవర్, లేబర్ కాలనీ, చింతల్, వరంగల్, స్వస్థలం పాండురంగాపురం, ఖమ్మంగా గుర్తించి అరెస్టు చేసి, న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ఖమ్మంలోనిఅదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం నందు మేజిస్ట్రేట్ శ్రీ అర్వ ప్రవీణ్ గారు సాక్షుల/పంచుల వాంగ్మూలాల ఆధారంగా కేసు విచారణ అనంతరం నిందితుడిపై నేరం రుజువైనందున 3 సంవత్సరాల 6 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించారు.ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టిన దర్యాప్తు అధికారి సురేష్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, , ప్రభుత్వ న్యాయవాది . గాయత్రి, . రామకృష్ణ, కోర్టు లైజన్ అధికారులు ఖ శ్రీకాంత్, నాగేశ్వరరావులను ఖమ్మం పోలీస్ కమిషనర్ అభినందించారు.

## మూడు నెలలుగా వేతనాల్లేక ఫీల్డ్ అసిస్టెంట్ల అవస్థలు



⏭ బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

⏭ కనీస వేతనం,పదోన్నతులు కల్పించాలని డిమాండ్

⏭ ఎంపీడీవో పద్మకు వినతిపత్రం

**టీ మీడియా,ఆగస్ట్14,సింగరేణి(కారేపల్లి):**

ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి వేతనాలను విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో పద్మను కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు వీసం నర్సయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు నిలిచిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ,కూలీలకు పనులు కల్పించడం నుంచి పథకం అమలు వరకు అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు సకాలంలో వేతనాలు అందకపోవడం సరికాదన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం అమలు చేయకపోవడంతో పాటు ప్రస్తుతం చెల్లిస్తున్న దినసరి వేతనాలు కూడా సక్రమంగా,సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.నెలల తరబడి వేతనాలు నిలిచిపోతే కుటుంబ అవసరాలు,పిల్లల చదువులు,ఇతర ఖర్చులు ఎలా భరించాలని ప్రశ్నించారు.ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం అమలు చేయాలని,అర్హత,సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో వేతనాలు నెలనెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో భూక్యా గణేష్, బానోత్ నందరాం,సాయమ్మ తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఎంతవరకు 'సేఫ్'?

● సేఫ్ డయాగ్నస్టిక్ సెంటర్‌పై ఆరోపణలు

● నాలుగేళ్లుగా కొనసాగుతున్న కార్యకలాపాలు




**టీ మీడియా, ఆగస్టు 14 , ఖమ్మం రూరల్:**

ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్‌రోడ్ పరిధిలో నిర్వహిస్తున్న 'సేఫ్' డయాగ్నస్టిక్ సెంటర్‌పై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెంటర్ నిర్వహణకు అవసరమైన రిజిస్ట్రేషన్లు, అనుమతులు ఉన్నాయా? అర్హత కలిగిన సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా? బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా? అనే అంశాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

స్థానికుల ఆరోపణల ప్రకారం ఈ కేంద్రం సుమారు నాలుగేళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సెంటర్‌కు సంబంధించిన చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్లు, అనుమతులు, సిబ్బంది అర్హతలు, వైద్య పర్యవేక్షణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించి స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**ఎంఎల్‌టీ అర్హత ఒక్కటే సరిపోతుందా?**

డయాగ్నస్టిక్ ల్యాబొరేటరీ నిర్వహణలో వ్యక్తిగతంగా ఎంఎల్‌టీ అర్హత కలిగి ఉండటం మాత్రమే సరిపోతుందా? సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు, రిజిస్ట్రేషన్లు పొందారా? నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**బయోమెడికల్ వ్యర్థాలపై ఆరోపణలు**

రక్త పరీక్షల అనంతరం మిగిలే ఉపయోగించిన సూదులు, రక్తంతో కలుషితమైన పరికరాలు, టెస్ట్ ట్యూబులు తదితర బయోమెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో, చెరువుగట్ల వద్ద, ఏటిగట్ల వద్ద లేదా గ్రామ శివార్లలో పడేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ ఆరోపణలు నిజమని అధికారుల విచారణలో తేలితే ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశంగా మారే అవకాశం ఉంది. బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలపకుండా వేరు చేసి, సురక్షితంగా సేకరించి, అధీకృత వ్యవస్థ ద్వారా నిబంధనల ప్రకారం నిర్వహించాల్సి ఉంటుంది.

**వ్యర్థాలను ఎవరు తరలిస్తున్నారు?**

'సేఫ్' డయాగ్నస్టిక్ సెంటర్ నుంచి వెలువడుతున్న బయోమెడికల్ వ్యర్థాలను ఎవరు సేకరిస్తున్నారు? ఏ అధీకృత సంస్థకు అప్పగిస్తున్నారు? వ్యర్థాల సేకరణ, తరలింపునకు సంబంధించిన రికార్డులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

**నాలుగేళ్లుగా కొనసాగుతున్నా తనిఖీలు ఎన్నిసార్లు?**

సెంటర్ సుమారు నాలుగేళ్లుగా కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎన్ని సార్లు తనిఖీలు నిర్వహించారు? రిజిస్ట్రేషన్ పత్రాలు, సిబ్బంది అర్హతలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ విధానం, సంబంధిత రికార్డులను పరిశీలించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమతులు ఉంటే వాటి వివరాలను అధికారులు వెల్లడించాలని, లేకపోతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**పత్రాలపై వస్తున్న ఆరోపణలపైనా విచారణకు డిమాండ్**

సెంటర్‌కు సంబంధించిన కొన్ని పత్రాల విషయంలో కూడా అనుమానాలు ఉన్నాయని, వాటిపై సమగ్రంగా పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతుల కోసం సమర్పించిన పత్రాలు చెల్లుబాటు అయ్యేవేనా? వాటి గడువు ఎంతవరకు ఉంది? ఎవరి పేరుతో జారీ అయ్యాయి? సిబ్బంది అర్హతలు ఏమిటి? బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు అధీకృత సంస్థతో ఒప్పందం ఉందా? వంటి అంశాలను అధికారులు పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి

⏭ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**టి మీడియా, ఆగస్టు 14, మధిర:**

ఖమ్మం జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధిర మండలంలోని మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ తదితర నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తినా సహించేది లేదని స్పష్టం చేశారు.మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి, జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు.మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా +o1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్--రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం +o1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు.జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరామర్శించిన మాజీ మంత్రి



**టీ మీడియా, ఆగస్టు 14 పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని ఎన్ హెచ్ 44 హై వే పై ప్రమాదానికి గురైన బాధితుడు బాలకృష్ణను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .ఇటీవల డబుల్ బెడ్రూం ల దగ్గర బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదారాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతున్న ఆవుల బాలకృష్ణను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు బాలకృష్ణ కుటుంబ సభ్యులను కలిసి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలకృష్ణకు ప్రస్తుతం అందుతున్న వైద్య చికిత్స గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న నిరంజన్ రెడ్డి అధైర్యపడవద్దని బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని కోరారు అనంతరం బాలకృష్ణ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు అవసరమైన సహాయం అందించేందుకు తన వంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు బాలకృష్ణ ప్రస్తుతానికి మెరుగైన చికిత్స పొందుతున్నాడు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు



**టీ మీడియా, ఆగస్టు 14, పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పోలీస్ స్టేషన్ లో అపహరణకు గురైన 18 బైకులు స్వాధీనం వాటి విలువ 12 లక్షల 50 వేల విలువ గల బైకులను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్ పి సునీతా రెడ్డి తెలిపారు జల్సాలకు అలవాటు పడి చోరీలకు పా ల్పడుతున్న ఆంధ్ర ప్రదేశ్ లోని నంద్యాల జిల్లాకు చెందిన అన్నతమ్ములు అమీర్ హంజా నబీ ఖాన్ లు మరో ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నామని అన్నారు పాత బైకుల పై టార్గెట్ చేసి పక్క రాష్ట్రాల్లో అమ్ము తారని ఎస్ పి తెలిపారు

# 23 అర్ధరాత్రి నుంచి ఆటోలు, క్యాబ్‌లు బంద్

● రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె

● ప్రకటించిన కార్మిక సంఘాలు



**టి మీడియా, ఆగస్టు 14,హైదరాబాద్ బ్యూరో :** ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23 అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు వివిధ కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య కళా నిలయంలో రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో 17 కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**లక్షలాది ఆటో, రిక్షాలతో హైదరాబాద్ దిగ్బంధిస్తాం**

ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, సమ్మెలో భాగంగా ముఖ్యమంత్రి నివాసం, అసెంబ్లీ, ప్రజా భవన్‌లను ముట్టడించే కార్యక్రమాలు చేపడతామని ఐకాస కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. లక్షలాది ఆటో రిక్షాలతో హైదరాబాద్‌ను దిగ్బంధిస్తామని ఆయన హెచ్చరించారు. ఆటో, రవాణా రంగాల కార్మికుల కోసం సంక్షేమ మండలిని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలను పెంచాల్సిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు.

**ప్రభుత్వం కొత్త యాప్‌ను ప్రవేశపెట్టాలి**

ఓలా, ఉబర్, ర్యాపిడో స్థానంలో ప్రభుత్వం సొంతంగా కొత్త యాప్‌ను ప్రవేశపెట్టాలని వారు కోరారు. అలాగే ఆటో డ్రైవర్లకు రూ.12,000 ఆర్థిక సహాయం అందించే పథకం అమలుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గాజుల ముఖేశ్? ?గౌడ్, మారయ్య, శ్రీకాంత్, రవిశంకర్, ప్రవీణ్, మల్లేశ్? ?గౌడ్ తదితర నాయకులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆటో, రిక్షా డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు సమర్పించేందుకు ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిశామని వారు తెలిపారు. గతంలో జరిగిన ఒక రోజు సమ్మె సమయంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదని వారు ఆరోపించారు.

**డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆగదు**

తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా నిరవధిక బంద్‌ను తెలియజేసే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి (టీఎస్టీయూసీ), శివానంద్ (టీఏఎమ్?డీయూ), శ్రీనివాస్ (జీయూటీఎస్?), జామా (జీహెచ్?ఏడీయూ), దయానంద్ (టీటీడబ్ల్యూయూ), కొమురయ్య (టీఏడీయూ) రాజు గౌడ్ (క్యాబ్? యూనియన్?), ఐకాస నేతలు రవికుమార్, సలీం, మజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుద్ర శ్రీనివాస చారికి ఘన సన్మానం



**టి మీడియా, ఖమ్మం :** కార్గిల్ యుద్ధంలో దేశం కోసం ప్రాణాలర్పించిన 527 మంది వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన కార్గిల్ టైగర్ హిల్ స్టెప్ ఛాలెంజ్ 2026 – ఎడిషన్లో ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వాకర్ ఆరుద్ర శ్రీనివాస చారి విశేష ప్రతిభ కనబరిచారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా జులై 26న నిర్వహించిన ఈ ఛాలెంజ్‌లో ఆయన ఏకంగా 2,04,919 అడుగులు నడిచి విజయవంతంగా పూర్తి చేశారు. వీర జవాన్లకు నివాళిగా ఆయన చూపిన ఈ దీక్షకు గాను నిర్వాహకుల నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శ్రీనివాస చారి సాధించిన ఈ అరుదైన విజయం పట్ల నగరంలోని లకారం వాకర్స్ అసోషియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లకారం వాకర్స్ అసోషియేషన్ ప్రతినిధులు, ఇతర సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ సభ్యులు ఉపేందర్, రామారావు, ఈశ్వర్, పిల్లి రాజు. వెంకట్. శరత్ చంద్ర.తో పాటు పెద్ద సంఖ్యలో వాకర్లు పాల్గొన్నారు. దేశభక్తితో కూడిన ఇలాంటి వ్యాయామ సవాళ్లలో స్థానిక వాకర్లు పాల్గొని నగరానికి గుర్తింపు తేవడం అభినందనీయమని లకారం వాకర్స్ ప్రతినిధులు కొనియాడారు.

# రాహుల్ గాంధీకి భారీ ఊరట

● పరువు నష్టం పిటిషన్ కొట్టివేత




**టి మీడియా, ఆగస్టు 14, ఢిల్లీ బ్యూరో :** కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. స్వాతంత్ర్య సమరయోధుడైన వీర్ సావర్కర్‌పై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో లఖ్?నవూ ట్రయల్? కోర్టు జారీ చేసిన క్రిమినల్? పరువు నష్టం ఫిర్యాదు, సమన్లను శుక్రవారం కొట్టివేసింది. ఈ కేసులో ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు పొందలేదని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని కోర్టుకు ధ్రువీకరించింది. దీంతో మేజిస్ట్రేట్? జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేసింది.2022 నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో రాహుల్? గాంధీ 'భారత్ జోడో యాత్ర' ర్యాలీలో నిర్వహించారు. ఆ సమయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, వీర్ సావర్కర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని ఆరోపించారు. అయితే, ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుడైన వీర్ సావర్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నాయని, నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. దీంతో రాహుల్?పై పరువు నష్టం కేసు మొదలైంది.అనంతరం, ఈ కేసుకు సంబంధించి లఖ్?నవూ మేజిస్ట్రేట్ కోర్టు 2024 డిసెంబర్ 12న రాహుల్?కు సమన్లు జారీ చేసింది. అయితే, లఖ్?నవూ కోర్టు ఆదేశాలను సవాల్? చేస్తూ, రాహుల్? గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడా ఆయనకు నిరాశ ఎదురైంది. 2025 ఏప్రిల్ 4న రాహుల్?కు జారీ చేసిన సమన్లను రద్దు చేయడానికి హైకోర్టు నిరాకరించింది. దిగువ కోర్టు విచారణను పునఃసమీక్షించుకోవడానికి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 397 కింద సెషన్స్ జడ్జిని ఆశ్రయించవచ్చని మౌఖికంగా పేర్కొంది.

**సుప్రీంను ఆశ్రయించిన రాహుల్**

ఆ తర్వాత హైకోర్టు ఉత్తర్వుకు వ్యతిరేకంగా రాహుల్? సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం, విచారణ కోర్టులో జరుగుతున్న కార్యకలాపాలపై 2025 ఏప్రిల్ 25న స్టే విధించింది. అంతేకాదు, ఆ సమయంలో, భవిష్యత్తులో స్వాతంత్ర్య సమరయోధులపై అవమానకరమైన లేదా వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దని న్యాయస్థానం ఆయన్ను గట్టిగా మందలించింది. వీర్ సావర్కర్‌కు మహారాష్ట్ర ప్రజలు ఎంతో గౌరవం ఇస్తారని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ రాహుల్? మళ్లీ అలాంటి వ్యాఖ్యలను పునరావృతం చేస్తే పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించింది. దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులపై ఎవరూ ఇటువంటి వ్యాఖ్యలు చేయడానికి అనుమతించమని స్పష్టం చేసింది. వారిని అపహాస్యం చేస్తే ఇకపై కోర్టు సుమోటోగా విచారణ చేపడుతుందని గట్టిగా మందలించింది.ఇదిలా ఉండగా, సుప్రీంకోర్టులో రాహుల్? దాఖలు చేసిన పిటిషన్‌ను ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వం గతంలో వ్యతిరేకించింది. కేసు ఫైల్, వాంగ్మూలాలు, దర్యాప్తు నివేదికను క్షుణ్ణంగా పునఃపరిశీలించిన తర్వాతే సమన్లు ??జారీ చేశామని, ప్రభుత్వ అభిప్రాయం ప్రకారం ఇవి ఆయనపై ఉన్న ఆరోపణలను బలపరుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తన అఫిడవిట్‌లో పేర్కొంది. రాహుల్? గాంధీ వ్యాఖ్యలు "ముందస్తు ప్రణాళికతో సమాజంలో ద్వేషాన్ని వ్యాప్తి చేసేలా ఉన్నాయని, ఈ కేసులో ఆయనకు ఉపశమనం నిరాకరిస్తూ హైకోర్టు తీసుకున్న నిర్ణయం చట్టబద్ధంగా సమర్థనీయమని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. మరోవైపు, రాహుల్ గాంధీకి ఉత్తర్‌ప్రదేశ్‌లోని న్యాయస్థానం గతంలో రూ.200 జరిమానా విధించింది. ఈ కేసులో పదే పదే విచారణకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

# బి సి హాస్టల్ లో మెడికల్ క్యాంప్




**టీ మీడియా, ఆగస్టు 14 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణములోనీ పి హెచ్ సి లోని డాక్టర్ లు అర్ బి ఎస్ కె సిబ్బంది 12వార్డు లో ఉన్న బి సి హాస్టల్ లో మెడికల్ క్యాంపు ఎర్పాటు చేశారు విద్యార్థులకు వైద్యం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆర్ బి ఎస్ కే డాక్టర్ సునిల్ కుమార్ 27మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందుల పంపిణీ చేశారు అలాగే మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యము పరిశుభ్రత గురించి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ ప్రతి విద్యార్థి మంగళ వారం శుక్రవారం రోజు హాస్టల్ లో ఉన్న గదులలో కాంపౌండ్ లో డ్రై డే కార్యక్రమం చెయ్యాలనీ అలాగే దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ లీలమ్మ హాస్టల్ వార్డెన్ కురుమూర్తి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ తిరుపతయ్య ఎ ఎన్ ఎం జయశ్రీ ఆశా కార్యకర్తలు రమాదేవి సావిత్రి పాల్గొన్నారు

# ఫుడ్ జంక్షన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**టి మీడియా, ఆగస్టు 14, మహబూబాబాద్:** మానుకోటలో నూతనంగా ఏర్పాటు చేసిన మానుకోట ఫుడ్ జంక్షన్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ శు క్రవారం ఘనంగా ప్రారంభించారు. ప్రైవేట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఫుడ్ జంక్షన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ.. మానుకోటలో ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని, మెరుగైన సేవలను అందించాలనే ఉద్దేశంతో ఫుడ్ జంక్షన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నూతనంగా వ్యాపార రంగంలో అడుగుపెడుతున్న నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలిపారు.

ప్రస్తుత కాలంలో ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేసేందుకు, స్నేహితులతో సమయం గడిపేందుకు మంచి ప్రదేశాలను కోరుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మానుకోట ఫుడ్ జంక్షన్ అందరికీ నచ్చేలా మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఆహార రంగంలో నాణ్యత, పరిశుభ్రత, మంచి రుచి, వినియోగదారుల పట్ల మర్యాద వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. వ్యాపారం అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించేలా సంస్థ ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే ఫుడ్ జంక్షన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే మురళీ నాయక్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మున్సిపల్ చైర్మన్ గూగుల్ జ్యోతి, స్థానిక వార్డ్ కౌన్సిలర్ చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్ రావు, పట్టణ స్థానిక కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ఫుడ్ జంక్షన్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, స్థానిక ప్రముఖులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై సీఎంచంద్రబాబు సమీక్ష

● తాగునీటి సరఫరాపై సీఎం దిశానిర్దేశం



**టి మీడియా, ఆగస్టు 14, అమరావతి బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతి వేగవంతమైంది. 2027 మార్చి నాటికి పనులు పూర్తి కావాలని పెట్టుకున్న లక్ష్యం మేరకు శరవేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతి సహా వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల తదితర అంశాలపై చర్చించారు.ఎల్?నినో ప్రభావం, లోటు వర్షపాతం, భూగర్భ జలాలు, తాగు నీటి సరఫరా, నిర్వహణా ప్రణాళిక, జలధార–జలహారతి కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో అధికారులతో పలు అంశాల గురించి చంద్రబాబు చర్చించారు.

**89.9 శాతం పనులు పూర్తి**

పోలవరం ప్రాజెక్టులో నిన్నటి (గురువారం) వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తైనట్టు అధికారులు తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నట్టు జలవనరుల శాఖ సీఎంకు వెల్లడించింది. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్–1,గ్యాప్–2లో పనులు శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్లు సహా పలు మౌలిక వసతుల పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు.

**వరద ప్రవాహాలొచ్చినా పనులు**

ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇటీవల కాలంలో 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు వచ్చినా పనులకు ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు అధికారులు తెలిపారు. సమీక్షకు మంత్రి నిమ్మల రామానాయుడు, జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మంత్రి నిమ్మల: ఉమ్మడి ప్రకాశం జిల్లా కరవు ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం కానుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆ ప్రాంతానికి సాగు, తాగు నీరు ఇచ్చేందుకు చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరిందన్నారు. ఆగస్టు చివరి వారంలో ట్రయల్ రన్ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని స్పష్టం చేశారు. అప్పటిలోగా మొదటి దశ పూర్తి చేసి నీళ్లు విడుదల చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

తాగునీటికే తొలి ప్రాధాన్యం: ఈ నెలాఖరులోగా వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల అన్నారు. వెలిగొండ నిర్వాసితులకు ఈ నెలలో రూ.600 కోట్ల పరిహారం ఇస్తున్నామన్నారు. నీటిపారుదలశాఖను వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసిందని నిమ్మల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టులో 77 శాతం పనులు పూర్తి చేశామన్నారు. ఈ ప్రాజెక్ట్?ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పోలవరం–భద్రాచలం మధ్య రివర్‌బేస్ పర్యాటకం అభివృద్ధి చేసే యోచనలో ఉన్నట్లు నిమ్మల తెలిపారు.